
ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 సంచిక -75 ఆదివారం 14 డిసెంబర్ 2025 పేజీలు - 8 వెల - రూ.. 5



## చంద్రబాబుకు భారీ ఊరట

### ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఏసిబి కోర్టు

**అమరావతి, డిసెంబర్ 13 :**

వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్‌మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత (మిగతా 2లో)




## బిజెపి పాగా

- తిరువనంతపురంలో కాషాయ జెండా రెపరెప..
- కార్పొరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం..
- 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఏ..
- కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని ..

**తిరువనంతపురం, డిసెంబర్ 13 :**

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ 2లో






# ట్రంప్ దూకుడుపై ఆందోళన



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 13 :**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు. సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# పెట్టుబడులపై వైసీపీ ఫేక్ ప్రచారం



**విశాఖపట్నం, డిసెంబర్ 13 :**

ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

## లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తిడి

**నల్గొండ, డిసెంబర్ 13 :**



తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఎకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడంలేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తాం గ్రామాభివృద్ధికి

# బిజెపి పాగా

(మొదటి పేజి (తరువాయి)

ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

## ఉపాధిహామీ పథకం

# మార్పులో ఆంతర్యం ఏమిటో

## వృధా ఖర్చు తప్ప మరోటి లేదు : ప్రియాంక



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 13 :**

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఏ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఏ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్ఆర్ఇజిఏ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

# ఆంధ్ర క్రికెటర్ దీపిక వినతికి ఆమోదం

## స్వగ్రామానికి రోడ్డు మంజూరు

## వెంటనే ఆదేశాలు ఇచ్చిన డిప్యూటీ సిఎం



**అమరావతి, డిసెంబర్ 13 :**

అంధ క్రికెటర్ దీపిక కోరిందే తడవు ఆ గ్రామానికి రోడ్డు మంజూరయ్యింది. డిప్యూటి సిఎంను అడిగిందే తడవుగా ఆమన వెంటనే రోడ్డును మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల

గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

## వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే

**హైదరాబాద్, డిసెంబర్ 13 :**

సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్-అనకాప్లలె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లోఅనకాప్లలె- సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్-గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్-హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం- అజ్మీర్ (07274), 28న అజ్మీర్-మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

# చంద్రబాబుకు భారీ ఊరట

(మొదటి పేజి (తరువాయి)

లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోన్నే ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

**అమరావతి, డిసెంబర్ 13 :**

రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు.వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పునరుద్దరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చున్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

# కళ్లముందే కన్నకూతురు మృతి

**అనకాపల్లి, డిసెంబర్ 13 :**

మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవ్వరికీ తెలీదు. అప్పటి వరకు ఆడుతూ పాడుతూ తమ కళ్లముందే ఉన్న వారు హఠాత్తుగా మృత్యుఒడిలోకి వెళుతుంటారు. అనుకోని ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు విడుస్తుంటారు. అయితే క్లళెదుట అయిన వారు ప్రాణాలు విడిస్తే ఆ బాధ వర్ణణాతీతమనే చెప్పాలి. ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతున్న ఆత్మీయులను కాపాడుకోలేక వారు నరకయాతన అనుభవిస్తారు. ఇలాంటి ఘటనే అనకాపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. తండ్రి కళ్ల ముందరే కుమార్తె ప్రాణాలు విడిచింది. తన ముందే కన్నబిడ్డ అలా చనిపోవడంతో ఆ తండ్రి కుప్పకూలి పోయాడు. అనకాపల్లి జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. సునీత అనే (18) యువతి రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. అది కూడా తండ్రి ఆటో కింద పడి ఆమె ప్రాణాలు కోల్పోయింది. శనివారం ఉదయం టెట్ పరీక్ష కోసం స్వయంగా తండ్రి ఆటోలోనే పరీక్షా కేంద్రానికి బయలుదేరింది సునీత. కుమార్తెను ఎగ్జామ్ సెంటర్‌కు తీసుకెళ్లేందుకు సదరు తండ్రి గూగుల్ మ్యాప్ సహాయం తీసుకున్నాడు. అయితే అదే తన కుమార్తెను దూరం చేస్తుందని అతడు ఊహించలేకపోయాడు. గూగుల్ మ్యాప్ చూసుకుంటూ ఆటో నడుపుతుండగా అనకాపల్లి జిల్లా సుంకరమేట్ట వద్ద ఆటో ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో సునీత అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. పరీక్ష రాసేందుకు వెళ్తున్న కూతురు.. తన ఆటోకింద పడి ప్రాణాలు విడవడంతో ఆ తండ్రి గుండెలవిసేలా రోదించడం అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గోల్ కొట్టిన సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 13 :**

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపురాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది. మెస్సీతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్టేడియంకు చేరుకోవడంతో ఉప్పల్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మెస్సీ గౌరవార్థం, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో ఒక ప్రత్యేకమైన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తలపడుతున్నాయి అవే సింగరేణి ఆర్ఆర్ టీమ్, అపర్ణ మెస్సీ టీమ్. సింగరేణి ఆర్ఆర్ టీమ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, అపర్ణ టీమ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ భాగమయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ మ్యాచ్‌ను తిలకించడానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, మ్యాచ్‌లోని అత్యంత ఆసక్తికర ఘట్టం ఏమిటంటే ఇప్పటికే గ్రౌండ్ లోకి సీఎం రేవంత్ రెడ్డి రాగ, మెస్సీ మ్యాచ్ చివరి ఐదు నిమిషాల్లో గ్రౌండ్‌లోకి దిగి తన జట్టు తరపున ఆడనున్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తూ కూర్చున్నారు. రాజకీయ ప్రముఖులు, ప్రపంచ స్థాయి క్రీడాకారుడు ఒకే వేదికపై ఫుట్‌బాల్ ఆడటం నగర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోనుంది.
అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరపున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.

# గుమ్మనూరు ఈశ్వర్ మరింత ఉన్నతంగా ఎదగాలి

*గుమ్మనూరు ఈశ్వర్‌కు గజమాలతో సత్కారం ..*
*టిడిపి యువనేత రవి ..*

**పామిడి డిసెంబర్ 13:**
మండలంలోని ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులను సమన్వయం చేసుకుంటూ యువతలో మంచి పట్టును సాధిస్తున్న టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నతంగా ఎదగాలని ఆపార్టీ యువనేత రవి ఆకాంక్షించారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆపార్టీ యువనేత రవి ఆయనను భారీ గజమాలతో సత్కరించి అతిపెద్ద కేకును కట్ చేయించారు. ఈసందర్భంగా యువనేత రవి మాట్లాడుతూ ప్రజాపక్షం టిడిపి లక్ష్యం అంటూ అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజలతో మమేకమై వారి అభ్యున్నతికి పాటుపడుతున్న పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. టిడిపి నిర్మాణం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు దూసుకెళుతున్న గుమ్మనూరు ఈశ్వర్ రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడిగా నిలుస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తుండగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని వారిద్దరి ఆశయాలకు అనుగుణంగా గుమ్మనూరు ఈశ్వర్ అభివృద్ధిలో పామిడి రూపురేఖలు మార్చటమే లక్ష్యంగా తన కార్యకలాపాలను ముమ్మరం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుండటమే అందుకు నిదర్శనం అన్నారు.


గుమ్మనూరు ఈశ్వర్‌ను భారీ గజమాలతో సత్కరిస్తున్న టిడిపి యువనేత రవి


అయ్యప్ప మాలదారులకు దుప్పట్లు అందిస్తున్న దృశ్యం

# అయ్యప్ప మాల ధారణ స్వాములకు దుప్పట్లు పంపిణీ

**అనంతపురం రూరల్, డిసెంబర్ 13:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అయ్యప్ప మాలధారణ స్వాములకు దుప్పట్లు పంపిణీ చేశారు. హుబ్లీ ఎయిర్పోర్ట్ డీజీఎం, ట్రస్ట్ సభ్యులు శ్రీమతి శ్రీలక్ష్మి , శ్రీనివాస్ దంపతుల కుమార్తె చిరంజీవి హారిక పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం తడకలేరు వద్ద ఉన్న శ్రీ శ్రీ అశ్వర్థనారాయణస్వామి ఆలయంలో శివ స్వాములకు, అయ్యప్ప స్వాములకు దుప్పట్లు, టవల్స్ వాటర్ బాటిల్స్, పండ్లు దక్షిణ ఇచ్చి స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ దేవుడి మాల ధరించి, దేవుడి సన్నిధిలో ఉంటూ చలికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. దేవుడు మానవ రూపంలోనే సహాయం చేస్తాడన్న భావన అందరిలో రావాలన్నారు. ఆపదలోనూ అవసరంలోనూ ఉన్నవారికి సహాయం చేసిన వారే దేవుడు అవుతారన్న విషయాన్ని మన పురాణాలు తెలిపాయన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదవారికి, దేవుడి ఆచరణలను పాటించే వారికి సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మల్లికార్జున, శివరాజు ప్రసాదు, శ్రీమతి శశికళ, మాజీ సర్పంచి శ్రీమతి వెంకటలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న బలరామయ్య

# అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం

**యాడికి, డిసెంబర్ 13 :**
యాడికి మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం గాదంశెట్టి బలరామయ్య కుటుంబం అయ్యప్ప మలాదార్లకు అన్నదానం (భిక్ష ) ఏర్పాటు చేశారు. బలరామయ్య కుమారుడు మద్దిలేటి సాయి జన్మదినాన్ని పురస్కరించుకొని దాదాపు 400 మంది అయ్యప్ప మాలదారులకు ఈ బిక్ష ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో బాల కుటుంబ సభ్యులతోపాటు అయ్యప్ప స్వామి అర్చకులు మాలాదారులు పాల్గొన్నారు.


అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# బలమైన నాయకునిగా ఎదుగుతున్న గుమ్మనూరు ఈశ్వర్

## గుమ్మనూరు ఈశ్వర్ ఉన్నత పదవులు అధిరోహించాలి .. ఘనంగా గుమ్మనూరు ఈశ్వర్ జన్మదినోత్సవ వేడుకలు..

**పామిడి, డిసెంబర్ 13:**
పార్టీ నిర్మాణం ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్న టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రజల్లో మంచి గుర్తింపును సంపాదిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా బలమైన నాయకునిగా ఎదుగుతుండటం శుభపరిణామం అని పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెటుయార్డు మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరీ, పార్టీ క్లష్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌసుపీర పేర్కొన్నారు. టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ జన్మదినోత్సవాన్ని పురష్కరించుకుని శనివారం గుత్తి మార్కెటుయార్డు వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్ ఆద్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం ముందు ఆపార్టీ శ్రేణులు జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, కార్యకర్తలు ఎలాంటి సమస్యలు తీసుకెళ్ళినా తక్షణం స్పందిస్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రజాసంక్షేమానికి కృషి చేస్తూ మండలాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. గుమ్మనూరు ఈశ్వర్ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి కన్వీనర్ బొమ్మా మోహన్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ రఫీ, పఠాన్ ఖలందర్, మాజీ కన్వీనర్ హుసేన్ పీర, బాబా ఫకృద్దీన్, నాయకులు సుంకప్ప, జి.కొట్టాల ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాల వేస్తున్న గుత్తి మార్కెటుయార్డు వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్


గుమ్మనూరు ఈశ్వర్ జన్మదినోత్సవ కేకు కట్ చేస్తున్న టిడిపి నాయకులు

# పురుషులతో సమానంగా మహిళలు రాణించాలి

## మహిళా ఆటో డ్రైవర్లకు లైసెన్స్‌లు పంపిణీ.. వైకాపా మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి..

**తాడిపత్రి, డిసెంబర్ 13:**
పురుషులతోపాటు మహిళలు కూడా ఆటో డ్రైవర్లుగా సమాజంలో సమానంగా రాణించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి పేర్కొన్నారు. తన కుమారుడు విఆర్ వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి శనివారం పదిమంది ఆటో డ్రైవర్లకు ఉచితముగా డ్రైవర్ లైసెన్సులు, యూనిఫామ్ డ్రస్సులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడపడం చట్టరీత్యా నేరమని, పేద ఆటో డ్రైవర్లకు లైసెన్స్ లు లేని కారణంగా పెనాల్టీ ల భారంతో ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లు జీవనం గడపడమే కష్టంగా ఉందన్నారు. వారు సమాజంలో చట్టాలను గౌరవించే విధంగా, ప్రయాణికులకు జవాబుదారీగా, క్రమశిక్షణతో నడుచుకొని ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. పురుషులతో పాటు మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా సమాజంలో రాణించాలన్నదే తన ఆశయమన్నారు. ఆసక్తిగల మహిళలు ముందుకు వస్తే వారికి ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటుచేసి, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు డ్రైవింగ్ యూనిఫామ్ కూడా ఉచితంగా అందజేస్తామన్నారు. చేయగలం. నేను నా కుమారుడు విఆర్. వెంకటేశ్వర రెడ్డి పేదలకు పక్షపాతిగా సేవాభావంతో సేవలు చేయడం జరుగుతుంది. ఎవరి వలన ఏదో లబ్ధి చేకూరుతుందని ఆశించి ఈ సేవా కార్యక్రమాలు చేయడం లేదన్నారు. ముఖ్యంగా యువత సేవ భావాన్ని అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని తాము కోరుతున్నామన్నారు. ఆర్.టి.ఓ అధికారులు పేద ఆటో డ్రైవర్లకు లైసెన్సులు త్వరగా మంజూరు చేయగలరని ఆశిస్తున్నామన్నారు.


ఆటో డ్రైవర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# పిల్లలకు అ,ఆలు నేర్పే తల్లి అంగన్వాడీ కార్యకర్తే..

## ఎమ్మెల్యే పరిటాల సునీత..


**రామగిరి, డిసెంబర్ 13:**
పిల్లలకు అన్నం తినడం, అ,ఆలు నేర్పే మొదటి తల్లులు అంగన్వాడీ కార్యకర్తలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలలోని అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 6మందికి, రామగిరి మండలంలో నలుగురికి, కనగానపల్లి మండలంలో 8మందికి మొత్తం 18 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరించారు. వారికి ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే పరిటాల సునీత అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో సెల్ ఫోన్ ధర 12వేల 500 రూపాయలు వెచ్చించి మీకు ఈ సెల్ ఫోన్లు అందించిందన్నారు.

# ఉపాధ్యాయుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకే క్రీడా పోటీలు

## యర్రగుడి క్రీడా మైదానంలో డివిజినల్ స్థాయి క్రికెట్ పోటీలు... గెలుపోటములను సమానంగా తీసుకోవాలి... డివైఈవో మల్లారెడ్డి.. టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున..

**బెళుగుప్ప, డిసెంబర్ 13:**
ఉపాధ్యాయుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలని లక్ష్యంతోనే ప్రభుత్వం క్రీడా పోటీలో నిర్వహిస్తోందని డివైఈవో మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం బెళుగుప్ప మండలం పరిధిలోని యర్రగుడి గ్రామం క్రీడామైదానంలో కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల డివిజనల్ స్థాయి క్రీడా పోటీలలో భాగంగా ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివైఈఓ మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఎర్రిస్వామి పాల్గొన్నారు. ఈ డివిజనల్ పోటీలలో రాయదుర్గం నియోజకవర్గం 5 మండలాలు, కళ్యాణదుర్గం నియోజకవర్గము నుండి 5 మండలాలు, బెళుగుప్ప మండలం మొత్తం 11 మండలాలు ఈ డివిజనల్ పోటీలలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా డివైఈవో మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడలను నిర్వహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలుపలకు తీయాలని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని. ఈ మంచి కార్యక్రమాన్ని క్రీడా స్ఫూర్తితో దీనిని పూర్తి చేయాలని ప్రతి ఒక్కరూ గెలుపోటములను సమానంగా స్వీకరించి ఎలాంటి ఉద్వేగాలకు లోను కాకుండా ఈ క్రీడలను సజావుగా జరిగేటట్లు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ నేచర్ తో ఉపాధ్యాయుల పట్ల స్నేహపూర్వకంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడుతుందని మనస్ఫూర్తిగా ఉపాధ్యాయులు కూడా ఇలాంటి కార్యక్రమాలను ఆశీర్వదించి విజయవంతం చేయాలని తెలిపారు. డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్న జట్లకు భోజన వసతిని డివైఈవో మల్లారెడ్డి, క్రీడాకారులకు స్నాక్స్ ను శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు ఏర్పాటు చేశారు. మొదటి మ్యాచ్ లో రాయదుర్గం మండలం సెట్టూరు మండలం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో మొదట శెట్టూరు జట్టు బ్యాటింగ్ చేపట్టి 15 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసింది ఆ తరువాత రాయదుర్గం మండలం జట్టు బ్యాటింగ్ చేపట్టి హెూరాహెూరీగా జరిగిన ఈ మ్యాచ్ లో సెట్టూరు పై రాయదుర్గం మండలం 9 వికెట్ల కోల్పోయి 107 పరుగులు చేసి ఒక వికెట్ తేడాతో రాయదుర్గం మండలం జట్టు విజయం సాధించింది. రాయదుర్గం మండలం జట్టులో ప్రధానోపాధ్యాయులు శంకరన్న 4 వికెట్లు తీసి జట్టును విజయ బాటలో నడిపించాడు. మధ్యాహ్నం జరిగిన 2వ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేపట్టిన బ్రహ్మసముద్రం మండలం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేపట్టిన డి.హీరేహాల్ మండల జట్టు 89 పరుగులకు ఆల్ అవుట్ అయింది. బ్రహ్మసముద్రం మండలం జట్టులో మహేష్ అత్యధికంగా 108 పరుగులు చేసి బ్రహ్మసముద్రం మండల జట్టు భారీ స్కోరుకు దోహదపడ్డాడు. ఈ కార్యక్రమంలో డివైఈవో మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు శంకరన్న, డి. హీరేహాల్ ఎంఈఓ వేణుగోపాల్,పీడీ గోపాల్ రెడ్డి, కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్, గంగాధర్ పిడి తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న డివైఈవో మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, కరెస్పాండెంట్ శ్రీనివాసులు


యర్రగుడిలో ఉపాధ్యాయుల డివిజినల్ స్థాయి క్రికెట్ సందర్భంగా పరిచయం చేసుకుంటున్న దృశ్యం


కాశిరెడ్డి నాయన ఆశ్రమం ఆరాధన మహెూత్సవంలో ఆకు పూజ నిర్వహించిన దృశ్యం

# ఘనంగా కాశిరెడ్డి నాయన ఆశ్రమ ఆరాధన మహెూత్సవం

**యాడికి. డిసెంబర్ 13 :**
పెద్దపప్పూరు మండలంలో వెలసిన శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో శనివారం ఆరాధన మహెూత్సవం భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ఆరాధన కాశిరెడ్డి నాయన ఆశ్రమంలోమహెూత్సవం సందర్భంగా స్వామి వారికి ఆకుపూజ, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ పూజారి రామ్మోహన్ పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.


ఏపీజేఎఫ్ రాయదుర్గం కమిటీ జర్నలిస్టులు

# జర్నలిస్టులు సమస్యల పరిష్కారానికి ఏపీజేఎఫ్ కృషి

**రాయదుర్గం, డిసెంబర్ 13 :**
జర్నలిస్టులు సమస్యల పరిష్కారానికి ఏపీజేఎఫ్ కృషి చేస్తుందని అధ్యక్షుడు రామాంజనేయులు, గౌరవాధ్యక్షులు రవిచంద్ర అన్నారు. ఏపీజేఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, గౌరా అధ్యక్షులు రవిచంద్ర, ఉపాధ్యక్షులు ఆఫ్గాన్ హుజూఫా ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని సమైక్యాంధ్ర భవనంలో రాయదుర్గం నియోజవర్గం నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా ఓబులేసు, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా వన్నప్ప, ఉపాధ్యక్షులుగా ఆవుల మనోహర్ ,సవరప్ప, కార్యదర్శులుగా హేమచంద్రారెడ్డి ,గోపాల్ కోశాధికారిగా రమేష్, ప్రచార కార్యదర్శులుగా నాగభూషణం, ఫణి కుమార్, కార్యవర్గ సభ్యులుగా హనుమంత రాయుడు, పెన్నప్ప బాషూ ,మధు ,అబ్బాస్ , మహమ్మద్ ,సుధాకర్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిని శాలువాలు పూలమాలతో సత్కరించారు శుభాకాంక్షలు తెలియజేశారు.




# యోగాతో మానసిక ఒత్తిడి దూరం

*ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..*
*మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి..*

**అనంతపురం, డిసెంబర్ 13:**
యోగ వల్ల మనిషికి ఉన్న ఒత్తిళ్ళు దూరం అవుతాయని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని పీవీకేకే కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025బి2026 కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎంపీ అంబికా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిత్యం కొద్ది సేపు యోగాసనాలు చేయడం వల్ల వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. మన రాష్ట్రం లోని విశాఖ బీచ్లో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఈ అంతర్జాతీయ యోగా డే వేడుకలో పాల్గొని ఘనంగా జరుపుకున్న విషయాన్ని గుర్తు చేశారు. యోగా అభ్యాసనాలు చేయడం వల్ల మనిషి ఆరోగ్యం ఎంతో పదిలం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పివికేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగాసనాలు సాధన చేయాలని సూచించారు. యోగాసనాలతో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా మెమొంటో ప్రశంస పతనాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణను ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నీ ,రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ నాయుడు ను ,అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి ,రాష్ట్రఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్పను , కళాశాల యాజమాన్యం తరపున పల్లె కుటుంబ సభ్యులు ,కళాశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమాంసపు ఉత్పత్తుల కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ నాయుడు , యోగాసనాల సంఘం గౌరవ అధ్యక్షుడు గొట్టిపాటి రామకృష్ణ, గురువు రాజశేఖర్ ,అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి సురేష్ ,రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప , ఇతర ప్రజా ప్రతినిధులు,పివి కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ సుబ్బారావు ,మన్మథేశ్వర్ రెడ్డి ,రమేష్ బాబు ,రాఘవేంద్ర శర్మ ,సంతోష్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, వైభవ్ కళాశాల ఉద్యోగులు



శ్రీ లక్ష్మీదేవికి పూలతో అలంకరణ

## సేవాకర్తలకు దుస్తులు పంపిణీ

**అమరాపురం, డిసెంబర్ 13:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో శ్రీ అజ్జయ్య స్వామి దేవాలయం పక్కన నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్టాపన జరిగి 41 రోజులు అయిన సందర్భంగా చివరి రోజు శనివారం లక్ష్మీదేవికి విశేష పూజలు ఆలయ అర్చకులుజోగప్ప స్వామి, సిద్ధార్థ స్వామి నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ జోగప్ప స్వామి శ్రీ సిద్ధార్థ మమత చేతుల మీదుగా 41 రోజులు సేవ చేసిన సేవాకర్తలకు దుస్తులు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



సేవాకర్తలకు దుస్తులు పంపిణీ చేస్తున్న సిద్ధార్థ మమత

## లక్ష్మినరసింహస్వామి దేవాలయం హుండీ లెక్కింపు

**రోళ్ల, డిసెంబర్ 13 :**
స్థానిక లక్ష్మినరసింహస్వామి దేవాలయం లో మార్చి నుంచి డిసెంబర్ 10 వరకు హుండీ లో భక్తులు సమర్పించిన కానుకలను శనివారం లెక్కించారు.హుండీ ద్వారా 7 లక్షల 23 వేలు 700 వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏటా హుండీ ద్వారా పెద్ద ఎత్తున కానుకలు వస్తున్నా ఆలయాన్ని అభివృద్ధి పరచడం లేదని అభిప్రాయాలూ భక్తులనుంచి వ్యక్తం అవుతుంది. ప్రధానగా ఆలయాల్లో వచ్చే కానుకలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధం. హుండీ లెక్కింపు గోప్యంగా లెక్కించి భక్తుల మనోభావాలకు దెబ్బతిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.



హుండీ కానుకలు లెక్కిస్తున్న దృశ్యం

## చామలగొందిలో ప్రజాదర్బార్

**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్..**

**గాండ్లపెంట, డిసెంబర్ 13 :**
గాండ్లపెంట మండలం చామలగొంది గ్రామ పంచాయతీ చామలగొంది గ్రామంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పజా దర్బార్ నిర్వహించాను. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకుని. ప్రతి వినతిని పరిశీలిస్తూ, సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.



## 100 రోజుల కార్యాచరణ పరిశీలన

**వందశాతం ఉతిర్ణత సాధించేలా కృషి..**
**ఎంఇఓ శ్రీధర్..**

**రోళ్ల, డిసెంబర్ 13 :**
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉతిర్ణత సాధించడమే ద్యేయం చేపట్టుతున్న 100 రోజుల కార్యాచరణ ను ఎం ఇ ఓ శ్రీధర్ శనివారం పరిశీలించారు. ఉపాధ్యాయులు వందశాతం ఉతిర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి ఎస్.ఎన్. శ్రీధర్ మండలంలోని హెుట్టేబెట్ట ఉన్నత పాఠశాలను పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు.అలాగే రొళ్ళ జడ్పీ.హెచ్.ఎస్, బిజీ హళ్ళి జెడ్పి.హెచ్.ఎస్, అంబేద్కర్ గురుకుల పాఠశాల, రత్నగిరి జెడ్పి.హెచ్.ఎస్, అలుపనపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలను కూడా సందర్శించారు. ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు జరిగే పరీక్షలను బాగా చదివి రాయాలని సూచించారు. సందేహాలను ఉపాధ్యాయులను అడిగి పరిష్కరించుకొని దానికి అనుగుణంగా చదువుకొని, మోడల్ ప్రశ్నాపత్రాలను బాగా సాధన చేసి మంచి మార్కులు పొందవచ్చు అన్నారు. అలాగే వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి సులభంగా ఉత్తీర్ణులు అవ్వడానికి సంసిద్ధులను చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు,విద్యార్థుల కృషితో ఆయా పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు సెలవు రోజుల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు విద్యార్థుల జవాబు పత్రాలు, మార్కుల రిజిస్టర్లను పరిశీలించారు.

# ఎంత అభివృద్ధి చేసినా రుణం తీర్చుకోలేను

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..**

**అగళి, డిసెంబర్ 13 :**
తక్కువ సమయంలోనే తనను అక్కున చేర్చుకొని గెలుపించిన ప్రజల రుణాన్ని తీర్చుకోలేనని ఎంత అభివృద్ధి చేసినా కూడా తక్కువేనని ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో పాటు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. రామనపల్లి సచివాలయ నూతన భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమం అనంతరం సీనియర్ నాయకులు శ్రీనివాసచార్ డాక్టర్ కృష్ణప్ప ఆధ్వర్యంలో రామనపల్లి పంచాయతీకి చెందిన 10 కుటుంబాలతో పాటు వైసిపి నాయకులు తిమ్మరాజు హనుమంతరాయప్ప శ్రీనివాస్ మాజీ డీలర్ శివన్న కృష్ణప్ప నాగభూషణ టిడిపిలో చేరారు వారికి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా కార్యక్రమాలు చేపడుతామన్నారు. రాజకీయాలతో ప్రమేయం లేకుండా అన్ని వర్గాలతో కలిసి మడకశిరను అభివృద్ధి వైపు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.అందులోను వెనుకబడిన అగళి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.మడకశిర నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే మడకశిర అమరాపురానికి శ్రీకృష్ణ జలాలు తీసుకురావడం జరుగుతూ ఉందన్నారు.జల హారతికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరువుతారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మండల నాయకులు జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి ఎంపీపీ రేణుక కామరాజు, సింగల్ విండో అధ్యక్షులు కుమార స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్ప కెంచప్పయాదవ్,ఎం ఆర్ శివరాములు, మాజీ సర్పంచ్ రవికుమార్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఆచార్, కే ఎన్ రమేష్,ప్రముఖ ఫ్లవర్ మర్చంట్ నారాయణప్ప,క్లస్టర్ కో కన్వీనర్ కమ్మరి శివన్న. ఇంజనీర్ చలపతి, పంచాయతీ కమిటీ అధ్యక్షుడు శివన్న, అన్ని అనుబంధ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామనపల్లి పంచాయతీలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



పార్టీలో చేరిన నాయకులకు కండువా వేస్తున్న ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీ

## వైసీపీ సర్పంచులు ఎంపిటిసి, టిడిపిలో చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన**
**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..**

**అగళి, డిసెంబర్ 13 :**
మండల పరిధిలోని కొమరేపల్లి,పంచాయతీ సర్పంచ్ సుజాత ఎంపీటీసీ నింగమ్మ బసవరాజు, ఉప సర్పంచ్ రాజన్న, రావుడి సర్పంచ్ బసవరాజు వైసీపీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా వారికి సాదరంగా పార్టీ కండువా కప్పి స్వాగతించారు.ఈ సందర్భంగా టిడిపిలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ వైసీపీలో సరైన నాయకత్వం లేకపోవడం వల్లే పార్టీని వీడి టిడిపిలోకి చేరామన్నారు.ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నాయకత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై చేరామన్నారు.ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీల సహకారంతో పంచాయితీలు అభివృద్ధి చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,లతోపాటు మండల నాయకులు జెడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, ఎంపీపీ రేణుక కామరాజ్, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, డైరెక్టర్ శివప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్ప కెంచ యాదవ్,ఎం ఆర్ శివరాములు, చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్లు కెంచరాయప్ప,శ్రీధర్, మాజీ ఎంపీపీలు మల్లేష్, సర్పంచులు లక్ష్మి లింగరాజు, నరసింహమూర్తి,సన్నమ్మ క్లస్టర్ కో కన్వీనర్ కమ్మరి శివన్న, మండల తెలుగు యువత అధ్యక్షుడు గోవిందరాజు,మాజీ సర్పంచులు నింగన్న, రవికుమార్, శివలింగప్ప, సీనియర్ నాయకులు కె ఎన్ రమేష్, శ్రీనివాసాచార్, ఫ్లవర్ మర్చంట్ నారాయణప్ప, ఆలూడి మాస్టర్ నరసింహప్ప, యువ నాయకులు మంజుచరణ్, దేవరాజు , బూతరాజు, మంజునాథ్ , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మండల సర్వసభ్య సమావేశం నిర్వహించిన దృశ్యం

## డుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలి


**మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు..**

**గుడిబండ, డిసెంబర్ 13:**
మండల సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకొనుటకు ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ రాధమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత సభ్యులు తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు అయితే సంబంధిత అధికారులు సమాధానం ఇవ్వలేక డుమ్మా కొట్టడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, జడ్పిటిసి భూత రాజు లు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం కోసం ఆయా శాఖ అధికారులతో చర్చించాలని సమావేశానికి వస్తే అధికారులు రాకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని కనీసం మూడు నెలలకు ఒకసారైనా సమావేశానికి వచ్చి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను వివరించకుండా డుమ్మా కొట్టడం సమంజసం కాదన్నారు అలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొను విధముగా నివేదికలు పంపాలని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు అర్హులను గుర్తించి వారి వారి స్థలంలో జియో టాకింగ్ చేసి జాబితాను సిద్ధం చేయాలని సూచించాగా హౌసింగ్ అధికారులు మాత్రం దానిని పట్టించుకోకుండా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ అధికారులు సైతం సమావేశానికి రాకుండానిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే సమావేశానికైనా అన్ని శాఖల అధికారులు హాజరు అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, ఏపీవో జగదీష్, ఏపీఎం తిప్పన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, మెడికల్ ఆఫీసర్ వెంగళరావు, సర్పంచులు, ఎంపిటిసి లు కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కాలభైరవస్వామి గ్రామోత్సవం

**ఆకట్టుకున్న చిన్నారుల కోలాటలు..**
**గురవయ్యల నృత్యాలు..**
**రథంపై విహరిస్తున్న కాలభైరవున్ని**
**దర్శించుకున్న పుర ప్రజలు..**

**ధర్మవరం, డిసెంబర్ 13:**
పట్టణంలో శ్రీ కాలభైరవస్వామి గ్రామోత్సవం శనివారం రాత్రి వరకు అత్యంత వైభవంగా సాగింది. పట్టణంలోని స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో శ్రీ మహాకాలభైరవాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం నుంచి స్వామి వారు రుద్రభైరవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శునక వాహనంపై పుర్రెల హారాలతో, ఆయుధాలు ధరించి భీకరుడైన భైరవుడు చూసేందుకు ఒకింత భయం గొల్పేలా కనిపించారు. పూజారి ధనుంజయఆచారి స్వామివారికి రుద్రభైరవ అలంకారం చేయడంతో పాటు గారెలు, ఇతర తినుబండారాలను నైవేద్యంగా సమర్పించారు. స్వామి రుద్రభైరవ అలంకారంలో ఉన్నందున పగటి పూట దర్శనం నిలిపివేశారు. సాయంత్రం సూర్యస్తమయం తరువాత స్వామి భీకరుడై దర్శనమిచ్చారు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఈ అలంకారంలోస్వామి దర్శనం ఉంటుందని పూజారి ధనుంజయఆచారి తెలిపారు. గోదారంగనాథ మహిళా మండలి సభ్యులు శివుని గీతా లాపాలు చేస్తూ కోలాటలతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. నృత్యాలు భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం స్వామి గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. కాలభైరవ ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించి రథంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. రథం ముందు గురవయ్యలు నృత్యాలు, చిన్నారుల కోలాట ప్రదర్శనలు చేస్తూ ముందుకు సాగారు. ధర్మవరం పురవీధుల్లో కాలభైరవున్ని కీర్తిస్తూ.. వారు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. రథంపై విహరిస్తున్న భైరవున్ని పుర ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు.



విశేష పూజలు అందుకుంటున్న ఉత్సవ విగ్రహం





మహిళల కోలాటం నృత్యాలు. ఊరేగుతున్న కాలభైరవ స్వామి

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా కదిరిలో ప్రత్యేక ఏర్పాట్లు

**కదిరి, డిసెంబర్ 13 :**
ముక్కోటి ఏకాదశి సందర్భంగా కదిరి శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధికారులతో,ఆలయ అర్చకులతో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమావేశం ఏర్పాటు చేసి ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. శ్రీవారి దర్శనానికి పలు రాష్ట్రాల నుండి భారీగా భక్తాదులు విచ్చేస్తున్నడంతో కల్పించాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనానికి భారీగా భక్తాదులు విచ్చేస్తారని అందరి సహకారంతో కార్యక్రమాన్ని



విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. భక్తాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం. మా వంతుగా అప్రమత్తంగా ఉంటామని సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సంతోషంగా ఇంటికి పంపే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. ముక్కోటి ఏకాదశి రోజున భక్తాదులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా,అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప గ్రామోత్సవం

**బత్తలపల్లి, డిసెంబర్ 13:**
బత్తలపల్లిలో శనివారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. అయ్యప్పస్వామి వెండి రథాన్ని అందంగా ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవాన్ని అయ్యప్ప సేవాకమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయ్యప్ప ఉత్సవ విగ్రహన్ని ఏర్పాటు చేసి పురవీధులలో, ఊరేగింపు నిర్వహించారు. గురుస్వామి శెట్టప్ప స్వామి తొలిపూజల అనంతరం వాహనం ముందుకు కదిలింది. వాహనం ముందు చిన్నారులు జ్యోతులు పట్టుకుని స్వాగతం పలుకుతుండగా అయ్యప్పలు ఆడుతూ ఊరేగింపు కొనసాగింది. అయ్యప్ప శరణుగోషతో పురవీధులలో మారుమోగాయి. బాణాసంచా కాలుస్తూ, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లైటింగ్ గొడుగులు ఆకట్టుకున్నాయి. రాత్రి 8గంటలకు ఉత్సవ విగ్రహం దేవాలయ సన్నిధికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణ, అయ్యప్ప సేవా సంఘం కమిటి సభ్యులు జక్కంపూటి పురుషోత్తంచౌదరి, జక్కంపూటి నాగభూషణ, జక్కంపూటి రామాంజనేయులు, సంగాల సూరీ, యాపిల్ నాయుడు,వడ్డె బొజ్జప్ప, శ్రీనివాసులు,వక్కల శ్రీనివాసులు, గోగుల కాటమయ్య, ఆక్కిం ప్రతాప్, జొన్నలగడ్డ రంగానాయుడు, బొమ్మినేని రాము, వేణు,కుమ్మర శివయ్య,ఫోటో స్టుడియో మహేష్ పాటు గ్రామ పెద్దలు.. అయ్యప్పస్వామి మాలదారులు శివస్వామి మాలదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



విశేష పూజలు అందుకుంటున్న ఉత్సవ విగ్రహం





జ్యోతులతో అయ్యప్ప స్వామి గ్రామోత్సవంలో పాల్గొన్న చిన్నారులు. గ్రామోత్సవంలో ఆకట్టుకున్న వివిధ వేషధారులు



పూజలో పాల్గొన్న విద్యార్థులు

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పూజలు

**ముదిగుబ్బ, డిసెంబర్ 13 :**
ముదిగుబ్బ మండల కేంద్రంలోని శ్రీ గణేశ హరిహర దేవాలయంలో శనివారం సాయంత్రం భక్తి వాతావరణం నెలకొంది. స్థానిక విశ్వ భారతి హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మికతను చాటుకున్నారు. ఆలయ ప్రాంగణంలో విద్యార్థినులు దీపాలు వెలిగించి గణపతిని ప్రార్థించగా, అనంతరం చేతబూని పట్టణ పురవీధుల్లో అయ్యప్ప నామస్మరణ చేస్తూ శోభాయాత్రగా విశ్వ భారతి హైస్కూల్‌కు చేరుకున్నారు.
పాఠశాల ప్రాంగణంలో అయ్యప్ప స్వామిని విశేషంగా అలంకరించి సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ సింగారెడ్డి అయ్యప్ప మాలధారులతో కలిసి భక్తిపూర్వకంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ సాగిన పూజలతో పాఠశాల ఆవరణ ఆధ్యాత్మిక సౌరభంతో నిండిపోయింది.
ఈ సందర్భంగా విద్యార్థులు శ్రమదానం, క్రమశిక్షణ, భక్తి భావం వంటి విలువలను అలవరుచుకోవాలని నిర్వాహకులు సందేశమిచ్చారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థ, అన్న ప్రసాదం పంపిణీ చేశారు. విద్యార్థుల చొరవతో నిర్వహించిన ఈ అయ్యప్ప పూజలు స్థానికంగా విశేష ఆకర్షణగా నిలిచాయి.



అయ్యప్ప స్వామి శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

# రోడ్డు ప్రమాదాలను నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

డిఎస్పీ భార్గవి..

**కోసిగి, డిసెంబర్ 13:**
రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక మైన చర్యలు చేపట్టాలని కోసిగి సిఐ, మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డికి ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం నాడు డిఎస్పీ భార్గవి కోసిగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిఐ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతలు, కేసుల నమోదు, పెండింగ్ కేసులు రౌడీషీటర్ల వివరాల రికార్డులను పరిశీలించారు. అలాగే పోలీస్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అల్లర్లు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు కౌన్సింగ్ ఇవ్వాలని, డ్రంకన్ డ్రైవ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటించే విదంగా అవగాహన కల్పించాలని తెలిపారు.ఇందులో సిఐ మంజునాథ్, ఎస్సై రమేష్ రెడ్డి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.


వార్షిక తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పీ భార్గవి

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు మూడవ స్థానం కైవసం

**కోసిగి, డిసెంబర్ 13 :**
పల్నాడు జిల్లా పెదకూరపాడు శ్రీ చైతన్య స్కూల్లో జరిగిన 51 వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలిక ల పోటీలలో కర్నూలు జిల్లా బాలికలు జట్టు మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు చావిడి వెంకటేష్ కార్యదర్శి వలకలదీన్నే వెంకటేష్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల10 తేదీ నుండి 12 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి కబ్బడి పోటీలలో 26 జిల్లాలు పాల్గొన్నాట్లు వారు తెలిపారు.. ఈ సందర్భంగా ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఎలమంచిలి శ్రీకాంత్ మూడవ స్థానం కైవసం చేసుకున్న కర్నూలు బాలికల జట్టు కు అభినందనలు తెలిపినట్లు వారు తెలిపారు.. జిల్లా జట్టు మూడవ స్తానం కైవసం చేసుకోవడం అభినందనీయమని, జట్టుకు ప్రత్యేక అభినందనలు తెలిపినట్లు వారు తెలియ జేశారు. ఇందులో రామకృష్ణ కబడ్డీ కోచ్, అమకతాడు స్కూల్ పీడీ రాజశేఖర్, పీడీ బాషా, అమకతాడు హనుమంతు .కోసిగి గర్ల్స్ హై స్కూల్ పీడీ ఖలీల్. దొడ్డనగేరి పీడీ చెన్న బసవ. వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా కర్నూల్ జిల్లా జట్టు నుంచి ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ టీమ్ కు ప్రాతినిధ్యం కోసం విశాఖపట్నంలో జరిగే నేషనల్ క్యాంపుకు సెలక్ట్ అవ్వడం జరిగింది.ఇందు ,లలిత, ప్రశాంతి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి విజయం సాధించాలని కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ అయినటువంటి వలకలదీన్నే,వెంకటేష్ కోరారు.


మూడవ స్థానం కైవసం చేసుకున్న జిల్లా జట్టుతో జిల్లా కార్యదర్శి వలకలదీన్నే వెంకటేష్

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జయప్రదం చేయండి

టిడిపి నేత భాస్కర్ల చంద్రశేఖర్‌కు ఆహ్వానం..



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 13 :**
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జయప్రదం చేయాలని రాష్ట్ర దివ్యాంగుల సాధికారిత ఫోరం (డిఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు బీసీ నాగరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి నేత భాస్కర్ల చంద్రశేఖర్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కు హాజరు కావాలని చంద్ర శేఖర్‌ను కోరారు. డిసెంబర్ 14వ తేదీన ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మంటపం లో జరిగే కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సామాజిక వేత్త మల్లెల అల్ ఫ్రైడ్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


ఆహ్వానపత్రిక అందిస్తున్న వికలాంగులు

# శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి ఆలయ ముఖద్వారం నిర్మాణానికి విరాళం


శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి మూల విరాట్.

**పెద్దకడబూరు, డిసెంబర్ 13 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామ శివారుల్లో వెలసిన వ్యాసరాయ ప్రతిష్ఠిత శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి ఆలయ రాతిశిల ముఖద్వారం నిర్మాణం కోసం శనివారం హైదరాబాద్ నగరానికి చెందిన భక్తుడు రమేష్ తన కూతురు సాయి చైతన్య పేర రూ. 50,000 విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఫోన్ పే ద్వారా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి భక్తుని పేరుపై అష్టోత్తర శతనామార్చనలు జరిపి శ్రీ స్వామివారి ఆశీస్సులు ఆ కుటుంబానికి మెండుగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


దాత రమేష్


మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీవిద్య, హనుమాపురం ఎంపీటీసీ సభ్యురాలు నరవ శశిరేఖ. హాజరైన అధికారులు

# అధికారులే డుమ్మాకొడితే సమస్యలు ఎవరితో చెప్పుకోవాలి

## పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశం.. ఎంపీపీ శ్రీవిద్య..

**పెద్దకడబూరు, డిసెంబర్ 13 :**
మండల సర్వసభ్య సమావేశానికి అధికారులే డుమ్మాకొడితే సమస్యలు ఎవరితో చెప్పుకోవాలని ఎంపీపీ శ్రీవిద్య అన్నారు. పెద్దకడబూరు మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో ప్రభావతి దేవి ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన తహసీల్దార్ గీతా ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారిణి సుచరితపై ఎంపీపీ శ్రీవిద్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని మండిపడ్డారు. తమ శాఖలలో ఉన్న సమస్యలను ఎవరిని అడగాలని అధికారుల తరుపున సర్వసభ్య సమావేశానికి వచ్చిన ప్రతినిధులను ప్రశ్నించారు. సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులను జారీ చేయాలని ఎంపీడీవో ప్రభావతి దేవిని ఆదేశించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలని హితవు పలికారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని కోరారు.
హనుమాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు నరవ శశిరేఖ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మండలం, గ్రామాల అభివృద్ధికి లక్షలాది రూపాయలను విడుదల చేస్తుందని ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. మాక్ అసెంబ్లీ ద్వారా విద్యార్థులలోని భాషణ నైపుణ్యాన్ని కూటమి ప్రభుత్వం వెలికి తీసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆయా వర్గాల ప్రజలకు అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు తల్లికి వందనం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. పంచాయతీ అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని స్పష్టం చేశారు. పెద్దకడబూరు – ఆదోని ప్రధాన రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ. 6 కోట్ల నిధులు విడుదల చేసిందని, త్వరలో పనులు మొదలవుతాయని తెలిపారు. ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు మాట్లాడుతూ గంగులపాడు గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కుమార్‌ను కోరారు. గంగులపాడు గ్రామానికి స్త్రీ శక్తి పథకం కింద మహిళల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సు నడపాలని డిమాండ్ చేశారు. వైస్ ఎంపీపీ ముత్తమ్మ మాట్లాడుతూ చిన్నతుంబళం గ్రామంలో పొదుపు పైసలు బ్యాంకులో కట్టమని మహిళలను నుంచి పైసలు తీసుకొని బ్యాంకులో కట్టకుండా మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఏపీఎం శ్రీనివాసులును ఆదేశించారు. బాపులదొడ్డి గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ మాట్లాడుతూ పంచాయితీ తరుపున వీధి లైట్లు వేయడానికి విద్యుత్ శాఖ లైన్ మ్యాన్ సకరించడంలేదని ఏఈ నారాయణ స్వామిని నిలదీశారు. ప్రైవేట్ వ్యక్తిచే వీధి దీపాలు వేయించుకోవాల్సి వస్తుందని, దీనికి బాధ్యులు ఎవరిని ఏఈని ప్రశ్నించారు. విద్యుత్ లైన్ మ్యాన్లు గ్రామ సర్పంచులకు సహకరించేలా ఆదేశిస్తానని ఏఈ చెప్పారు. పంచాయితీ తీర్మాణం లేకుండానే బుక్ కీపర్లను ఎలా నియమించుకుంటారని గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ ఏపీఎం శ్రీనివాసులును నిలదీశారు. మండలంలోని వివిధ గ్రామాలలో వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కుమార్ తెలిపారు. మండలంలోని గంగులపాడు, బాపులదొడ్డి గ్రామాలలో గ్రామ సచివాలయాల నూతన భవన నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించినట్లు పంచాయతీ రాజ్ శాఖ ఏఈ మల్లయ్య స్పష్టం చేశారు. ఒక్కొక్క గ్రామ సచివాలయ నిర్మాణానికి రూ. 32 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే పీకలబెట్ట, బసలదొడ్డి, హెచ్ మురవణి, చిన్నతుంబళం గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణం కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు ఒక్కొక్క దానికి 36 లక్షల చొప్పున మంజూరు అయ్యాయని తెలిపారు. పీఎం అబీమ్ కింద పెద్దకడబూరు – 1, కల్లుకుంట, దొడ్డిమేకల గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి ఒక్కొక దానికి రూ. 42 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఎంఈవో – 1 ఉస్మాన్ బాషా మాట్లాడుతూ మండలంలో సీజనల్ హాస్టళ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. టెన్త్ విద్యార్థుల కోసం 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. టెన్త్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.


ఏవో సుచరిత గైర్హాజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ శీవిద్య

### ఎంపీటీసీల వేతనాలు విడుదల చేయాలి

ఎంపీటీసీలకు గౌరవ వేతనం విడుదల చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శ్రీవిద్య, వైస్ ఎంపీపీలు ముత్తమ్మ, ఇర్ఫాన్ దేశాయ్, ఎంపీటీసీలు కుదే లక్ష్మి, సుజాత, కురువ వెంకటేశ్, మల్లేష్, బీబీ ఎంపీడీవో ప్రభావతి దేవికి వినతిపత్రం అందజేశారు. గత 26 నెలల గౌరవ వేతనం అందాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎంపీటీసీలకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం విడుదలపై నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. అక్టోబర్, 2025 వరకు ఎంపీటీసీల గౌరవ వేతనం విడుదల కోసం ప్రతిపాదనలు పంపామని ఎంపీడీవో ప్రభావతి దేవి చెప్పారు.

### ఆదోని ప్రత్యేక జిల్లా కోసం తీర్మాణం..

ఆదోని ప్రత్యేక జిల్లా కోసం మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఏకగ్రీవ తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపాలని సీపీఐ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శ్రీవిద్యకు వినతిపత్రం అందజేశారు. పశ్చిమ ప్రాంతాలైన మంత్రాలయం, ఆలూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని ప్రత్యేక జిల్లా కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు అంజినేయ సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. పశ్చిమ ప్రాంతంలో వలసలు జోరు అధికంగా ఉంటుందని, వలసల నిర్మూలనకు ఆదోని ప్రత్యేక జిల్లా కావాలని, ఇందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మన్న, జెడ్పీటీసీ రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్ పటేల్, సొసైటీల అధ్యక్షులు కందనాతి నరసప్ప, మీ సేవ ఆంజనేయులు, ఇరిగేషన్ శాఖ జేఈ సంజీవ్ కుమార్ ఏపీఎం శ్రీనివాసులు, ఏపీవో చంద్రశేఖర్, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వీర గోవిందమ్మ, పశు వైద్యాధికారి వికాస్ తేజ, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వాలని వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం.
ఆదోని ప్రత్యేక జిల్లా కోసం తీర్మాణం చేయాలని వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఆదోని జిల్లా సాధన దీక్షలో మేము సైతం ఉంటున్న నాయకులు

## సంఘీభావం తెలిపిన బుడగ జంగాల నాయకులు ..

**ఆదోని, డిసెంబర్ 13 :**
ఆదోని జిల్లా ఏర్పాటు సాధనలో భాగంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో కుల మత వర్గ వర్ణ విప్లవ సాంఘిక రాజకీయ పార్టీలన్నీ కలిసి ప్రతిరోజు మేము సైతం అంటూ పాల్గొంటున్నాయి. శనివారం ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ, ఆలూరు ప్రాంతాల నుండి బుడగ జంగాల నాయకులు మేము సైతం అంటూ ఆదోనిలో జిల్లా కోసం ఏర్పాటుచేసిన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొండ నారాయణ, రుద్రాక్షల బజారి, రుద్రాక్షల మహేష్, ముతామరప్ప కొండపల్లి, మారెప్ప మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పడితే చుట్టుపక్కల ఉన్న ఐదు తాలూకాలకు విద్యా వైద్య ఉద్యోగ సాగునీరు తాగునీరు విషయాలలో మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని వెంటనే గుర్తించి ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పాటు చేసేంతవరకు కలిసికట్టుగా ఉద్యమాలు చేస్తూనే ఉంటామన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమం ఇంకా ఉధృత రూపం దారుస్తుందని జరగబోయే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.


ఆదోని జిల్లా సాధన దీక్షలకు సంఘీభావం తెలిపిన బుడగ జంగాల నాయకులు


ఖో ఖో కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న గ్రామ పెద్దలు

# ఖో ఖో యూ-18 బాలికల కోచింగ్ క్యాంప్ ప్రారంభం

**కోసిగి, డిసెంబర్ 13 :**
కోసిగి మండలం జంపాపురం హైస్కూల్‌లో ఖో ఖో కోచింగ్ క్యాంప్‌ను గ్రామ పెద్దలు సీతారామరెడ్డి , మాజీ సర్పంచ్ బసప్ప శనివారంనాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖోఖో అసోసియేషన్ ట్రెజరర్ ఖలీల్ అహ్మ ద్ హాజరైనారు. కార్యక్రమం కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సులోచన మేడం అధ్యక్షత వహించి జరిపించారు. సీనియర్ వ్యాయామం ఉపాధ్యాయులు రాజారాం జంపాపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారం తో ఘనంగా జరిగింది. కర్నూలు,నంద్యాల జిల్లాలో ని క్రీడాకారులు హాజరైనారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సందర్భంగా రామచంద్ర అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# గద్వాల సోమన్న "వెన్నెల నవ్వింది" పుస్తకావిష్కరణ

**పెద్దకడబూరు, డిసెంబర్ 13 :**
నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామ జడ్పీ పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహితీవేత్త, బాలబంధు గద్వాల సోమన్న విరచిత 85వ పుస్తకం "వెన్నెల నవ్వింది" పుస్తకావిష్కరణ ఎమ్మిగనూరు పట్టణంలో శనివారం 66వ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో జరిగింది. కర్నూలు స్పెషల్ ఫోర్స్ డీఎస్పీ మహబూబ్ బాషా, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ జి. నారాయణ స్వామి, వీహెచ్పీఎస్ సలహాదారులు పందికోన ఈరన్న, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు రామాంజనేయులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీ గిడ్డయ్య, ముగతి ప్రతాప్ పాల్గొన్నారు. అతి తక్కువ సమయంలో 85 పుస్తకాలు రాసి ప్రచురించిన బహు గ్రంథకర్త, కృతికర్త గద్వాల సోమన్నను అభినందించారు.



'వెన్నెల నవ్వింది' – పుస్తకం


గద్వాల సోమన్న 'వెన్నెల నవ్వింది' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం. మాట్లాడుతున్న కవి గద్వాల సోమన్న

# బైకు అదుపు తప్పి వ్యక్తికి గాయాలు

**కోసిగి, డిసెంబర్ 13 :**
బైకు అదుపు తప్పి కోసిగి మండలం, చిర్తన కల్లు గ్రామానికి చెందిన ఎదులింటి హనుమంతు, కు తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఎదులింటి హనుమంతు శనివారం నాడు సాతనూరు కి వెళ్లి తిరిగి సొంత ఊరు చిర్తన కల్లు కి వస్తూ సాతనూర్ కోట్టలా దగ్గర బైక్ అదుపు తప్పి కింద పడిపోవడం తలకు బలమైన గాయం,అయి చేయి విరిగి స్పృహ కోల్పోవడంతో కుటింబీకులకు సమాచారం అందించారు .వెంటనే 108కి సమాచారం ఇవ్వటం తో 108 సిబ్బంది ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది, సిబ్బంది రామకృష్ణ జగదీష్ ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి కర్నూలు కు రెఫెర్ చేశారు.


గాయాలైన హనుమంతు



శ్రీ లక్ష్మీనరసింహస్వామికి పూలతో అలంకరణ

# లక్ష్మీ నరసింహ స్వామికి వైభవంగా రుద్రాభిషేకం

**అట్లూరు, డిసెంబర్ 13:**
మండలంలోని బద్వేల్- కడప ప్రధాన రహదారి కుంభగిరి మెయిన్ రోడ్డు ఆర్చి వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజాము నుండి రుద్రాభిషేకం, అభిషేకం, కుంకుమార్చన, ప్రాకారోత్సవం పంచామృత అభిషేకం, వివిధ రకాల పూజలు, ప్రధాన అర్చకులు ఆలయ ధర్మకర్త జెసిపి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు ధర్మకర్త తెచ్చిన పూలలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని అలంకరణ చేసి మహా మంగళహారతి తీర్థప్రసాద లు ఆలయానికి వచ్చిన భక్తాదులకు అందజేశారు. కుంభగిరి గ్రామం చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి మొక్కుబడులు తీర్చుకున్నారు.



వెంకటసుబ్బారెడ్డి భౌతికకాయం వద్ద నివాళు లర్పిస్తున్న నల్లేరు విశ్వనాథరెడ్డి

# వెంకటసుబ్బారెడ్డి మృతి బాధాకరం

**నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి..**

**బద్వేల్ డిసెంబర్ 13:**
బద్వేల్ మండలం బోయినపల్లి గ్రామ వాస్తవ్యులు, రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు పాలగిరి సుబ్బారెడ్డి కుమారుడు, పాలగిరి మధుసూదన్ రెడ్డి సోదరుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ తిరుమల రెడ్డి అల్లుడు పాలగిరి వెంకటసుబ్బారెడ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లి, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అకస్మిక మరణంతో దిగ్భ్రాంతికి గురైన కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేయటం జరిగినది. విశ్వనాథ రెడ్డి వెంట వైఎస్ఆర్సీపీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప ర్యాలీలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనాలి

**వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ..**

**దువ్వూరు, డిసెంబర్ 13:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల తో మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలతో సంతకాలు చేయించిన లేఖల వాహనాన్ని శాంతియుత ర్యాలీ ద్వారా తాడేపల్లి లోని రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపాలని నిర్ణయించారని దువ్వూరు



మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం దువ్వూరు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ర్యాలీగా వెళ్లి లేఖలతో కూడిన వాహనాలను కడపలోని జిల్లా

# యోగ పోటీల్లో హిమజశ్రీకి ప్రథమ స్థానం

**రామకుప్పం, డిసెంబర్ 13:**
మండల కేంద్రానికి చెందిన హిమజశ్రీ యోగ పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. శనివారం కుప్పంలోని బైరుగానిపల్లిలో శ్రీ విశ్వశాంతి యోగాశ్రమంలో నిర్వహించిన పోటీల్లో జిల్లాస్థాయి ఛాంపియన్షిప్ గా గెలుపొందింది. దీంతో యోగాశ్రమ సిబ్బంది, తల్లిదండ్రులు హిమజశ్రీ ని ఘనంగా అభినందించారు



యోగ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన హిమజశ్రీ

# గుడిపాడులో టీకా కార్యక్రమం ఆకస్మిక తనిఖీ

**డీఎంహెచ్ఓ డా. కె. నాగరాజు..**

**దువ్వూరు, డిసెంబర్ 13:**
దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఇమ్యూనిజేషన్ (టీకా) కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్వో) డా. కె. నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా టీకాలు వేసేటప్పుడు వైద్య సిబ్బంది తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు మరియు కోల్డ్ చైన్ నిర్వహణపై కీలక సూచనలు చేశారు, ముఖ్యంగా, వాక్సినేషన్ ప్రక్రియలో ఉపయోగించే ఐస్ ప్యాక్స్ యొక్క స్థితిని గమనించాలని, ఏఎన్ఎం లు తమ వద్ద టీకా వేయాల్సిన వారి డ్యూ లిస్ట్ కచ్చితంగా ఉంచుకోవాలని, దీని ద్వారా ప్రతి ఒక్కరికి సకాలంలో టీకా అందేలా చూడాలని తెలిపారు, టీకా వేసే సమయంలో ఏ టీకా ఎందుకు వేస్తున్నారో వివరించడంతో పాటు, తరువాత మళ్ళీ ఎప్పుడు వాక్సిన్ వేయించాలి మరియు దాని కోసం ఎక్కడ పాల్గొనాలో తల్లిదండ్రులకు/సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా తెలియజేయాలని ఆదేశించారు, వైద్య సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు యూనిఫాం ధరించాలని, ఇమ్యూనిజేషన్ కార్యక్రమం గురించి ప్రజలకు ముందు రోజునే సమాచారం అందించాలని డా. నాగరాజు సూచించారు, భద్రతా ప్రమాణాలలో భాగంగా, టీకాలు ఇచ్చిన అనంతరం వాటిని పారవేయడానికి హబ్ కట్టర్ తప్పనిసరిగా ఉపయోగించాలని ఆదేశించారు,



సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎంహెచ్ఓ డా. కె. నాగరాజు

గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎం హెచ్వో తో పాటు, డిప్యూటీ డీఎంహెచ్వో డా. వి. మల్లేస్, ఎపిడామోలాజిస్ట్ ఖాజామొహిద్దీన్,ఎస్వో ఏ. రమేష్, ఏఎంవో వెంకట్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఎస్. రోషిని, ఆరోగ్య విస్తరణ అధికారి పి. రాజగోపాల్, పీహెచ్ఎన్ విజయ కుమారి, హెల్త్ సూపర్వైజర్స్ కె. వీరాంజనేయులు, డి. వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ లు జనార్దన్ రావు, హరి ప్రియా,ఏఎన్ఎం లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రహదారికి మోక్షం..

**గోపినాథపురం - మహమ్మద్ బాయ్‌పల్లి మధ్య బిటి రోడ్డుకురూ. 50 లక్షల నిధులు.. నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి చొరవ..**

**అట్లూరు, డిసెంబర్ 13:**
అట్లూరు మండల పరిధిలోని కొండూరు గ్రామపంచాయతీ గోపీనాథపురం - మహమ్మద్ బాయ్‌పల్లి గ్రామం వరకు గుంతలమయమై అసౌకర్యంగా మారిన రహదారికి మోక్షం లభించింది. స్థానిక బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వారి తనయుడు యువ నాయకుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ రితీష్ రెడ్డి చొరవతో ఆయా గ్రామాల మధ్య బిటి రోడ్డు (తారురోడ్డు) ఏర్పాటు కానుంది. రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నిధులు రూ. 50 లక్షలు వెచ్చిస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధులు. 1.4 కిలోమీటర్లు మొత్తం తారు రోడ్డుతో నిర్మాణం పనులు ప్రారంభం కానున్నాయి. ద్విచక్ర వాహనాలు పాదచారులు ఈ దారి వెంట వెళ్లలేక గుంతల్లో తీవ్ర ఇబ్బందులు పడేవారు ఇకపై అటువంటి పరిస్థితులకు ఉండవు. శనివారం ఈ రోడ్డును అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ ఈ ఈ మల్లికార్జున, డి ఈ లక్ష్మీ మాధవి, అట్లూరు మండలం పంచాయతీ రాజ్ ఏఈ హసీనా, పరిశీలించారు. రోడ్డు పనులు పూర్తి



రహదారి పనులను పరిశీలిస్తున్న అధికారులు

కావడం ద్వారా ప్రయాణం సౌకర్యవంతంగా సాగనున్న నేపథ్యంలో చౌటపల్లి, మహమ్మద్ బాయ్ మల్లి, కొండూరు తదితరఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తంచేస్తూ బిటి రోడ్డు ఏర్పాటుకు చొరవ చూపిన అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పుమల్లికార్జున రెడ్డికి, మండల సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# హిరమండలం సర్వసభ్య సమావేశం రసాభాస

**సభ్యుల మధ్య తోపులాట..**
**పోలీసులు జోక్యం ..**
**గుత్తేదారులకు అందని**
**ఉపాధి హామీ బిల్లులు ..**
**అధికారులకు పట్టని సమస్యలు..**
**సభ్యులు ధ్వజం..**

**హిరమండలం, డిసెంబర్ 13 :**
హిరమండలం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం రసాభాసగా మారింది. సభ్యులు మధ్య చోటుచేసుకున్న తోపులాట గందరగోళం పరిస్థితులకు దారితీసింది.దీంతో పోలీసులు జోక్యం చేసుకోవడం సద్దుమణిగింది. ఎంపీపీ తూలుగు.మేనక అధ్యక్షతన మండలం పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన చర్చి లో కొండరాగోలు ఎంపీటీసీ బెవర.గంగాధర్ మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మాణం బిల్లులు లబ్దిదారులకు చెల్లించని విషయం అధికారికారుల దృష్టికి తీసుకు వెళ్లారు.వీటి పై సంబంధిత అధికారులు సమాధానం చెప్పారు.జెడ్పీటీసీ పొగిరి.బుచ్చిబాబు




సమావేశంలో విగ్వివాదానికి దిగిన సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మేనక

కలుగుజేసుకుని మీ ప్రభుత్వం లో మంజూరు చేసిన పథకాలని వైకాపా సభ్యులకు తెలిపారు.తంప సర్పంచ్ గణపతి శ్రుతి కలుపగా వైకాపా ఎం ఎల్ పురం సర్పంచ్ చిరంజీవులు జోక్యం చేసుకోవడం సభ్యులు మధ్య మాటామాటా పెరిగి ఒకరికొకరు త్రోపులాడకోవడం చోటుచేసుకున్నాయి.పోలీసులు కలుగు చేసుకుని ఇరువర్గాలు సభ్యులను సర్ది చెప్పడం తో గొడవ సద్దుమణిగింది.హిరమండలం లోని తెలుకల,కుమ్మరి వీధుల్లో త్రాగు నీటి సమస్య,సుభలయ ఆర్ అండ్ ఆర్ కాలనీలో డ్రెయినేజీ నిర్మాణం,ఎస్బీఐ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ సమస్యలు కో ఆప్షన్ సభ్యులు విష్ణు ప్రసాద్ పండా అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.ఎడమ ప్రధాన కాలువ పై పలు గ్రామాలకు వెళ్ళె మార్గాలు వంతెన లు శిధిలావస్థకు చేరుకున్నాయని,నూతన నిర్మాణాలు చేపట్టాలని పిఎసిఎస్ చైర్మెన్ గోళ్ల.సింహాచలం కోరారు.తుంగ తంపర,గులుమూరు వద్ద వంశధార కరకట్టలు పటిష్టం చేయాలని సభ్యులు కోరారు.ఉపాధి హామీ నిధులు తో చేపట్టే పనులకు సంబందించిన గుత్తేదారులకు బిల్లులు సొమ్ము అందడం లేదని సభ్యులు తెలిపారు.గతం లో అధికారులు దృష్టికి తీసుకు వచ్చిన పలు సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని సభ్యులు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతి రావు, వైఎస్ ఎంపీపీ వైకుంఠరావు వైకుంఠరావు,వివిధ శాఖల అధికారులు తదితరులు. పాల్గొన్నారు

# కదిరిలో ఘనంగా హిందూ సమ్మేళనం

**కదిరి, డిసెంబర్ 13:**
కదిరి పట్టణం ప్రభుత్వ బాలికల కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎం ఎస్ పార్థసారథి, బ్రహ్మం గారి మఠం మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విరజానంద స్వామి, భావనశిని ఆశ్రమంశ్రీ శ్రీ శ్రీ భవ్యానంద మాతాజీ, డా అర్చకం కుమార రాజాచార్యులు, సి కే వివేకానంద ,లాయర్ సుబ్బరాజు గుప్తా,టీడీపి నాయకులు (కాంట్రాక్టర్) గాలివీటి కృష్ణ మోహన్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు. హిందూ సమాజం పట్ల గౌరవ భావం, హిందూ ధర్మం పట్ల అంకితభావం , హిందువులలో ఐక్యత పెంచేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున హిందూ సోదరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్




కదిరిలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్న మాట్లాడుతున్న నాయకులు, స్వామీజీలు



వెంకటసుబ్బారెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మంచూరు

# ప్రొఫెసర్ వెంకట సుబ్బారెడ్డి మృతి బాధాకరం

**డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..**

**అట్లూరు, డిసెంబర్ 13:**
బద్వేల్ మున్సిపాలిటీ 22వ వార్డు నివాసి వరంగల్ ఎన్ఐటి కాలేజీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న పాలగిరి వెంకటసుబ్బారెడ్డి(42) శుక్రవారం మరణించారు. పాలగిరి వెంకటసుబ్బారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి ఆయన పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంతో మంది విద్యార్థులను ఆయన గొప్పగా తీర్చిదిద్దారని తన ప్రసంగాల ద్వారా అనేక మందికి మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యుల ను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి పాలగిరి వెంకటసుబ్బారెడ్డి చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరమని అన్నారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డి వెంట ముఖ్య నాయకులు, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసుల రెడ్డి, డీలర్ జ్యోతి కృష్ణారెడ్డి తదితరుల కార్యకర్తలు పాల్గొన్నారు.




ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న అట్లూరు ఎస్సై నాగ కీర్తన

# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**అట్లూరు ఎస్సై నాగ కీర్తన..**

**అట్లూరు, డిసెంబర్ 13 :**
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ఇల్లందు అట్లూరు ఎస్సై నాగ కీర్తనఅన్నారు. శనివారం సాయంత్రం అట్లూరు ఎస్ఐ నాగ కీర్తన ఆధ్వర్యంలో స్థానక పోలీస్ స్టేషన్ సెంటర్లో ఎస్ఐ నాగ కీర్తన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైపాల్గొని వాహనదారులకు హెల్మెట్ పైన అవగాహన కల్పించారు. అతివేగంగా వాహనాలు నడుపొద్దని, ర్యాష్ డ్రైవింగ్ చేయొద్దని అలాగే లైసెన్స్ లేకుండా, పత్రాలు లేకుండా వాహనాలు నడుపొద్దన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. మాదకద్రవ్యాలు, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలను సేవించరాదని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది చెన్నకేశవయ్య, చంద్ర, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ భవన నిర్మాణం పరిశీలన

**రామకుప్పం, డిసెంబర్ 13:**
మండల కేంద్రంలో సచివాలయం వద్ద నూతనంగా నిర్మించే నున్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణంపై యూనిట్ ఇంచార్జ్ సీతాపతి, మాజీ ఎంపీటీసీ అరుణ రవి పరిశీలించారు. ఈ సందర్భంగా శాశ్వత అన్న క్యాంటీన్ నిర్మాణం కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను శరవేగంగా చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు. నిరుపేదలకు మూడు పూటలా అన్నం పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు.



అన్న క్యాంటీన్ భవన నిర్మాణం పనులను పరిశీలిస్తున్న టిడిపి నేతలు

# ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి

**కేంద్ర మంత్రి పెమ్మసానిని కలిసిన ఎమ్మెల్యే కాకర్ల..**

**ఉదయగిరి, డిసెంబర్ 13:**
గుంటూరులో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు డా. పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం లోని గ్రామీణ అభివృద్ధి గురించి, నూతన గృహ నిర్మాణాల మంజూరు గురించి రోడ్లు,భవనాలు,సెల్ ఫోన్ టవర్ల అభివృద్ధి అంశాలపై చర్చించి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కోరారు.



కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



మావులూరును సత్కరించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

# వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా మావులూరు

### శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నెల్లూరు, డిసెంబర్ 13:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల, మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర పిఏసి సభ్యులు ,నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి స్వగృహంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏస్టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిచౌటూరు.శీనయ్య ,వైఎస్ఆర్సీపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు.ఎందేటి సురేంద్ర,గిరిజన నాయకులు వెనేటి బ్రహ్మయ్య,ఏలూరు బుజ్జి పాల్గొన్నారు.

# మావులూరుకు ఘన సన్మానం

### కొరుటూరు సర్పంచ్ పామంజి శ్రీనివాసులు..


**నెల్లూరు, డిసెంబర్ 13:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల, మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర పిఏసి సభ్యులు ,నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు కొరుటూరు సర్పంచ్ పామంజిశ్రీనివాసులు, శ్రీహరి కోట విష్ణు తదితరులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



శ్రీనివాసులు రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

# శాసించే నాయకుడు చెన్నూరు మోహన్ రెడ్డి

**సంగం డిసెంబర్ 13:** మండలంలోని అతి చిన్న పంచాయతీలలో ఒకటి మక్తాపురం. ఈ పంచాయతీలో ఉన్నత స్థాయి చదువులు చదివి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న కుటుంబాల్లో ఒకటి చెన్నూరు మోహన్ రెడ్డి కుటుంబం. ఈ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు జరగాలంటే ముందుండి నడిపించే గొప్ప నాయకుడిగా పేరుగాంచిన వ్యక్తి చెన్నూరు మోహన్ రెడ్డి. గ్రామస్థాయిలే కాకుండా ఉన్నత స్థాయిలలో అధికారులు సైతం ఆయనకు పనులు చేసేందుకు సహకారం అందిస్తున్నారు. ఇలాంటిది ఆత్మకూరు నియోజకవర్గంలో ఆసన సభ్యులుగా విజయం సాధించి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులుగా పేరుగాంచిన ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో ఈ పంచాయతీలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటే మోహన్ రెడ్డి పుణ్యమే అని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు.



పంచాయతీలో ఎన్ని రోజుల నుంచో ఎదురుచూస్తున్న సచివాలయ పంచాయతీ కార్యాలయం నేటికీ నెరవేరుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ పంచాయతీలో ఏ పనులు కావాలన్నా సమీప దూరంలో ఉన్న అన్నారెడ్డి పాలెం గ్రామపంచాయతీలో వెళ్లి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడి ఉండింది అలాంటిది ఇప్పుడు. ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు జరగాలంటే ఆ కుటుంబంతో సహకారం అందిస్తేనే గ్రామములో ఏదైనా పనులు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి సంబంధించి సుమారు 66 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్డు పనులు స్థానిక గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వపరంగా వచ్చిన ఈ పనులు అధికారుల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. మా గ్రామ పెద్దాయన పక్కనుండి ఈ రోడ్డు నిర్మాణ కార్యక్రమాలు చేయించడం మాకు సంతోషంగా ఉందని గిరిజనులు తెలిపారు. ఈ పంచాయతీలో సుమారు కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు జరిగినాయని ఇందుకు కారణం చెన్నూరు మోహన్ రెడ్డి అని స్థానికులు తెలుపుతున్నారు.



పంచాయతీలో జరిగిన సిమెంట్ రోడ్డు పనులు

# అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏపీ

### నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం నిరంతర కృషితో పరిశ్రమలు తీసుకొస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి వర్యులు,యువనేత నారా లోకేష్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్..

**సంగం, డిసెంబర్ 13:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రివర్యులు యువ నాయకులు నారా లోకేష్ బాబు కృషితో రాష్ట్రంలోని విశాఖపట్నం భారతదేశంలోనే అతిపెద్ద పరిశ్రామిక నగరంగా, గ్లోబల్ ఎకనామిక హబ్‌గా కాబోతోందిదని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ అన్నారు.



శనివారం నాడు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో 49 పారిశ్రామిక ప్రాజెక్టుల ద్వారా రాబోయే మూడు సంవత్సరాల ఐదు లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఐటీ ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు. గత వైసిపి జగన్మోహన్ రెడ్డి అరాచకా పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా వచ్చిన దాఖలాలు లేవన్నారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి రాజధానిగా కబోతున్నది రాబోయే 3 సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం భారతదేశంలోనే అతి పెద్ద గొప్ప రాజధాని, పరిశ్రమలు కేంద్ర బిందువుగా రాష్ట్రం అభివృద్ధి సాధించబోతుంది అని అన్నారు.

# మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..

**అగళి, డిసెంబర్ 13 :** అగళి మండలంలోని పలు గ్రామాలలో శనివారం అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు.రామనపల్లి గ్రామంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి భూమి పూజ,ఆగళిమండల కేంద్రంలో శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ, కార్యక్రమంలో పాల్గొని, ఆగళి ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం, నరసంభూది గ్రామంలో సిసి రోడ్ ప్రారంభ కార్యక్రమం, కొమరేపల్లి గ్రామంలో గ్రామ సచివాలయ భవనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జడ్పిటిసి సభ్యులు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంపీపీలు,మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న దృశ్యం





ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని సన్మానిస్తున్న నాయకులు. జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు షీల్డు అందిస్తున్న దృశ్యం

### ఉపాధ్యాయుల డివిజనల్ క్రికెట్ టోర్నీ

# ముదిగుబ్బ జట్టు ఘన విజయం

### కెప్టెన్ వినోద్ కుమార్ అర్ధ శతకం.. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కైవసం..

**ధర్మవరం(ముదిగుబ్బ), డిసెంబర్ 13:** ఉపాధ్యాయులకు నిర్వహించిన డివిజనల్ స్థాయి క్రికెట్ మ్యాచ్ ధర్మవరం ఆర్‌డీటీ గ్రౌండ్‌లో ఉత్సాహభరితంగా జరిగింది. ఈ పోటీలో ముదిగుబ్బ టీచర్స్ జట్టు, కనగానిపల్లి టీచర్స్ జట్టును ఉత్కంఠభరితంగా ఓడించి ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కనగానిపల్లి టీచర్స్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. 12 ఓవర్ల పరిమిత మ్యాచ్‌లో కనగానిపల్లి జట్టు ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 113 పరుగులు సాధించి ముదిగుబ్బ జట్టుకు 114 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కనగానిపల్లి ఆటగాళ్లు క్రమశిక్షణతో బ్యాటింగ్ చేయడంతో ప్రేక్షకులు ఉత్సాహంగా చప్పట్లు కొట్టారు. లక్ష్య ఛేదనకు దిగిన ముదిగుబ్బ టీచర్స్ జట్టుకు కెప్టెన్ వినోద్ కుమార్ ఓపెనర్‌గా బరిలోకి దిగారు. తొలి నుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం చూపించారు. కీలక సమయంలో బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి అర్ధ శతకం సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ముదిగుబ్బ జట్టు ఇంకా నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది.

అద్భుత ఆటతీరుతో అజేయంగా నిలిచిన కెప్టెన్ వినోద్ కుమార్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్, ముదిగుబ్బ మండల విద్యాశాఖ అధికారి రమణప్ప, తాడిమర్రి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశులు, బత్తలపల్లి మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ నాయక్‌తో పాటు పీడీలు రఘునాథ్ రావు, అంజన్న, రమేష్ బాబు, కోడవండ్లపల్లి హైస్కూల్ ఉపాధ్యాయుడు నారపరెడ్డి, పాల్గొని ఆటగాళ్లను అభినందించారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ముదిగుబ్బ టీమ్‌ను ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు ఘనంగా అభినందించారు. ఉపాధ్యాయుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా ఇలాంటి పోటీలు మరింత నిర్వహించాలని పలువురు ఆకాంక్షించారు.



మ్యాచ్ విజయం అనంతరం విజయ్ కేతనంతో ముదిగుబ్బ జట్టు ఉపాధ్యాయులు

# దీపిక కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

### జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరుణ్. కుమార్..

**అమరాపురం, డిసెంబర్ 13:** అంధ మహిళల టీ20 వరల్డ్ కప్ విజేత జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన అమరాపురం మండలం హేమావతి పంచాయితీ తంబాలహట్టి గ్రామం దీపిక తండ్రి చిక్క తిమ్మప్ప, తల్లి చిత్తమ్మ , కుమారులు ఈరన్న, గిరీష్, కుటుంబ సభ్యులను ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షుడు వరుణ్ కుమార్ శనివారం రాత్రి పరామర్శించారు. ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు, టీవీ, ఫ్యాన్లు, కుక్కర్లు, దుస్తులు, బెసిట్లు, అందజేశారు. దీపిక కుటుంబాన్ని కలిసి అవసరమైన అన్ని వస్తువులు అందజేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించడంతో మడకశిర జనసేన పార్టీ నాయకులతో కలిసి సామాగ్రి అందజేసినట్లు తెలిపారు.

అనంతరం వరుణ్ కుమార్ గునేపల్లి నుండి తంబాలహట్టి రోడ్డును పరిశీలించారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తంబాలహట్టి నుంచి హేమావతి రోడ్డుకు మూడు కోట్ల యాభై లక్షలు రూపాయలు, గునేపల్లి నుంచి తంబాలహట్టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయిందని జిల్లా అధ్యక్షుడు వరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర తాలూకా ఇన్చార్జ్ రంగస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆనంద్ కృష్ణ అమరాపురం మండల ఉపాధ్యక్షుడు, ఇంచార్జ్ అనిల్ కుమార్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ ఓంకార స్వామి, శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కరేగౌడ్,, గొల్ల మారినపల్లి రామచంద్రప్ప డీలర్ జయరాం దయానంద్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



దీపిక తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షుడు వరుణ్ కుమార్



ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన టీ 20 వరల్డ్ కప్ జట్టు కెప్టెన్ దీపిక





దీపిక తంబాలహట్టి స్వగృహానికి వెళ్లిన జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్. కుమార్. గుంతలమైన తంబాల హట్టి రోడ్డు



మావులూరుకు శుభాకాంక్షలు తెలిపిన నరేంద్ర రెడ్డి, షబ్బీర్

# మావులూరుకు అభినందనల వెల్లువ, ఘన సత్కారాలు

**నెల్లూరు, డిసెంబర్ 13:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల, మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర పిఏసి సభ్యులు ,నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఇందుకూరుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డిని పలువురు నాయకులు ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం,శాలువాతో సత్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి, బట్టేపాటి నరేంద్రరెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్. షబ్బీర్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



ఆధ్యాత్మిక సందేశాన్ని అందించిన బ్రదర్ వూలా డానియల్ రవికుమార్

# బుచ్చిరెడ్డిపాలెంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

**నెల్లూరు, డిసెంబర్ 13:** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో క్రైస్తవభక్తి వాతావరణంతో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పత్రి జాకబ్ మెమోరియల్ డైమండ్ జూబ్లీ తెలుగు బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో "సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ -2025" ఉత్సాహభరితంగా జరిపారు.ఈ సభలో ప్రముఖ వాక్యప్రచారకులు బ్రదర్ వూలా డానియల్ రవికుమార్ (గూడూరు) ప్రత్యేక ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.ఆయన "దావీదు పట్టణమందు నేడు మీకొరకు రక్షకుడు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు" అని శుభవార్తను ప్రకటిస్తూ సువార్త యొక్క మర్మాన్ని పాల్గొనేవారికివివరించారు.వేడుకలలో భాగంగా కేక్ కటింగ్,క్యాండిల్ లైట్ సర్వీస్ వంటి విశిష్ట కార్యక్రమాలు నిర్వహించబడగా, సభా ప్రాంగణం సంగీతంతో,సువార్త గీతాలతో మార్మోగింది.ప్రధాన అతిథిగా టౌన్ చైర్‌పర్సన్ భర్త మోర్ల మురళి పాల్గొని యేసు జన్మదినం యొక్క విశిష్టతపై అభినందనలు తెలిపారు.సంఘపెద్దలుగా తాతపూడి సుశీలమ్మ, మిరియాల సుశీలమ్మ, పత్రి లలితమ్మ, బి. కల్పన, డి. యాకోబు, యం. యోనా, యన్. సురేష్, పి. సురేష్, యస్. రవి, కాకాని విక్టర్ తదితరులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.కార్యక్రమాన్ని రెవ. పత్రి దేవదానం, బ్రదర్ కుడారి ప్రసాద్, బ్రదర్ కె. రవికుమార్ కన్వీనర్లుగా విజయవంతంగా నడిపించారు. ఈ వేడుకలతో బుచ్చినగరంలో పండుగ వాతావరణం నెలకొంది.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణకు 3వ బ్యాచ్

**విజయవాడ, డిసెంబర్ 13:** స్వయం ఉపాధి రంగంలో ఎన్టీఆర్ జిల్లాను దేశంలో ఒక మోడల్ జిల్లాగా తీర్చిదిద్దాలని, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సీఎం చంద్రబాబు నాయుడు ఆశయ స్ఫూర్తితో ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ తో పాటు, ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో తీవ్రంగా కృషి చేస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలోని ఎస్.హెచ్.జి మహిళలకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో విడతల వారీగా ఐదు రోజుల పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పిస్తున్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు రెండు బ్యాచ్ లు అక్కడ శిక్షణ తీసుకుని రాగా, ఆదివారం మూడో బ్యాచ్ శిక్షణ పొందేందుకు బయలు దేరనుంది. ఈ ఐదు రోజుల శిక్షణ లో 3వ బ్యాచ్ కు నేచురల్ ఫార్మింగ్, హానీ తయారీ, వర్మికంపోస్టింగ్ పై శిక్షణ ఇస్తారు.

ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ దగ్గర గల ఆల్ఫా హోటల్ దగ్గర నుంచి ఆదివాంర మధ్యాహ్నం 1:30 నిమిషాలకు బయలు దేరే బస్సుకు కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ముఖ్యఅతిథులుగా హాజరై జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి రూరల్ కో-ఆర్డినేటర్స్ సొంగా సంజయ్ వర్మ, జి.వి.నరసింహారావు, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి రూరల్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి లతో పాటు తదితరులు పాల్గొంటారు.





# జనవరి 12న మన శంకర వరప్రసాద్‌గారు

సంక్రాంతి కానుకగా జనవరి12న మన శంకర వరప్రసాద్ గారు

హైదరాబాద్,డిసెంబర్13(ఆర్ఎన్ఎ): మన శంకర వరప్రసాద్ గారు చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ లను కలిపి ఒకే స్క్రీన్‌లో చూపించే అవకాశం తనకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకొంటోంది. ఈ సందర్భంగా శనివారం చిత్రం విడుదల తేదీని ప్రకటించారు. ఈ ఈవెంట్ పెట్టడానికి ప్రధాన కారణం మూవీ విడుదల తేదీని ప్రకటించడమేనని, నిర్మాత సాహు గారపాటి అన్నారు. చిరంజీవిని తాము 30 ఏళ్ల క్రితం ఎలా చూశామో, అలానే డ్యాన్స్ చేశారని, నిజంగా ఫ్యాన్స్‌కు ఇది ఒక ఫీస్ట్‌లాంటి సినిమా అని తెలిపారు.

# అఖండ-2లో గూస్‌బంప్స్



నటసింహం నందమూరి బాలక ృష? హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్-డివోషనల్ ఎంటర్టైనర్ 'అఖండ 2: తాండవం' . భారీ అంచనాల నడుమ థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీకి మంచి స్పందన వస్తుంది. తొలి భాగం 'అఖండ' స ృష్టించిన సెన్సేషన్‌కు కొనసాగింపుగా వచ్చిన ఈ సీక్వెల్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల అనంతరం ఆ అంచనాలను నిజం చేస్తూ సినిమా మాస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా బాలయ్య నట విశ్వరూపం, పవర్‌ఫుల్ డైలాగ్స్, రుద్ర తాండవం వంటి యాక్షన్ సన్నివేశాలు బాలయ్య అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. అయితే.. ఈ మూవీ శివుడి పాత్ర బాలయ్యనే డామినేట్ చేసేలా ఉంది. తాండవంలో బాలక ృష?ను దర్శకుడు బోయపాటి శ్రీను మరింత ఎలివేటెడ్ క్యారెక్టర్‌లో చూపించాడు. అఘోర లుక్, ఉగ్రరూపం, హావభావాలు, పవర్ పుల్ యాక్షన్ సన్నివేశాల్లో బాలయ్య చూపించిన ఇన్టెన్సిటీ సినిమాకే ప్రధాన బలం అని చెప్పొచు. వాస్తవానికి బోయబాటి - బాలయ్య సినిమా అంటే.. లాజిక్ లను పక్కన బెట్టిన వారి చేసే మ్యాజిక్ చూడాల్సిందే. ఈ కాంబో ఎక్కువ మాస్ ఎలివేషన్లకు ప్రాధాన్యం ఇస్తుందనే విషయం తెలిసిందే. ఈ మూవీలో కూడా బోయపాటి తన మార్క్ టేకింగ్‌తో, బాలయ్య పాత్రను దాదాపు ఓ సూపర్ హ్యూమన్ గా క్రియేట్ చేశారనే చెప్పాలి. అందుకు తగ్గట్టుగానే బాలయ్య పాత్ర ఎనిమిది సంవత్సరాలు కఠోర తపస్సు చేసినట్టు చూపించారు. ఇదిలా ఉంటే.. 'అఖండ 2: తాండవం'లో మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పరమేశ్వరుడి పాత్ర. తొలి భాగం 'అఖండ'లో శివుడి ప్రస్తావన ప్రతీకాత్మకంగా మాత్రమే ఉండగా, ఈ సీక్వెల్‌లో ఆ భావన మరింత విస్తరించింది. ఈసారి ఏకంగా కైలాసం నుంచి పరమేశ్వరుడు భూమికి దిగివచ్చే ఘట్టాన్ని చూపించడం ఆధ్యాత్మికతత్వాన్ని మరింత పెంచినట్టు అయింది. కథలో అఖండ తల్లి మరణించే సందరరేలో వచ్చే ఈ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలుస్తోంది. ఈ సన్నివేశంలో కైలాసంలో ఉన్న శివుడు స్వయంగా భూమిపైకి వచ్చి అఖండ తల్లి చితికి అగ్నిసంస్కారం చేసినట్టు చూపించారు. ఈ సీన్ ను దర్శకుడు బోయపాటి అత్యంత భక్తిభావంతో, గ్రాండ్ విజువల్ తో తెరకెక్కించారు. అలాగే.. ఆ సీన్ కు తగ్గట్టుగా తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ కలిసొచ్చి థియేటర్లలోని ప్రతి ప్రేక్షకుడికి గూస్ బంప్స్ వచ్చేలా చేస్తున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. వెంటనే ఆ సీన్ ముగిసిన తర్వాత చప్పట్లతో థియేటర్లు మార్మోగుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఈ కీలక ఘట్టంలో శివుడి పాత్రలో నటించింది బాలీవుడ్ నటుడు తరుణ్ ఖన్నా . హిందీ టెలివిజన్ ప్రేక్షకులకు శివుడిగా ఇప్పటికే సుపరిచితుడైన తరుణ్ ఖన్నా, ఈ సినిమాలోనూ అదే గంభీరతతో పరమేశ్వరుడి పాత్రలో ఒదిగిపోయారు. ఆయన తెరపై కనిపించిన ప్రతిసారి గూస్‌బంప్స్ రావడం ఖాయమని ప్రేక్షకుల అభిప్రాయం. తరుణ్ ఖన్నా 2015లో ప్రసారమైన మైథలాజికల్ సీరీస్ 'సంతోషి మా'లో తొలిసారి శివుడిగా నటించి మంచి పేరు సంపాదించారు. ఆ తర్వాత 'కర్మఫల్ దాత శని', 'పరమావతార్ శ్రీ క ృష?', 'శ్రీమద్ రామాయణ', ప్రస్తుతం ప్రసారమవుతున్న 'కాల్ భైరవ రక్షక్ శక్తిపీఠ్ కే' వంటి పలు సీరియల్స్‌లోనూ శివుడి పాత్రను పోషించారు. శివుడిగా ఆయనకు ఉన్న అనుభవమే 'అఖండ 2'లో ఆ పాత్రను మరింత నమ్మకంగా చూపించేందుకు ఉపయోగపడిందని చెప్పాలి.

# ఆరు దేశాలలో దురంధర్ నిషేధం



రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ధురంధర్. యురి ఫేమ్ ఆదిత్య ధార్ తెరకెక్కించిన ఈ సినిమాలో సారా అర్జున్ కథానాయికగా నటించింది. అలాగే అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, మాధవన్ తదితర స్టారాది స్టార్స్ నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ధురంధర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబడుతున్న ఈ మూవీ గురించి ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సూపర్ హిట్ సినిమాపై నిషేధం విధించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఆరు దేశాలు ఈ సినిమాను నిషేధించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు ఈ నిషేధాన్ని విధించాయి. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కిన ధురంధర్ మూవీలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండడంతో ఇస్లామిక్ దేశాలు ఈ సంచలన నిర?యాన్ని తీసుకున్నాయి. గతంలో, 'స్కై ఫోర్స్', 'ఫైటర్', 'ఆర్టికల్ 370', 'టైగర్ 3' సినిమాలను కూడ ఈ దేశాలలో నిషేధించారు. అయితే ధురంధర్ చిత్ర బ ృందం తమకు ఆసమస్య రాకుండా శాయశక్తులా ప్రయత్నించింది. కానీ అది సాధ్యం కాలేదు. సెన్సార్ బోర్డు ఈ సినిమా రిలీజ్ కు అంగీకరించలేదు. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదలైంది. అప్పటి నుండి, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లు, భారతదేశంలో రూ. 200 కోట్లు వసూలు చేసింది. ఈ వారాంతంలో ఈ సినిమా మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. కాగా చాలా సంవత్సరాల తర్వాత ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ హిట్ కొట్టాడు. ఈ సినిమా అతని కెరీర్‌కు మంచి మైలేజ్ ఇచ్చింది. వివాదాలు ఉన్నప్పటికీ, సినిమాకు భారీ కలెక్షన్లు సాధిస్తున్నాయి. అయితే ఇప్పుడు నిషేధం కూడా సినిమా కలెక్షన్లపై పెద్దగా ప్రభావం చూపదని తెలుస్తోంది.




# కలెక్షన్స్‌లో బాలయ్య అఖండ తాండవం

నందమూరి బాలక ృష? నటించిన 'అఖండ 2' థియేటర్లలో మాస్ తుఫాను స ృష్టిస్తోంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్లతో ప్రారంభమై తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. బాలయ్య నట విశ్వరూపం, హై వోల్టేజ్ యాక్షన్, ఆధ్యాత్మిక ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ షోస్ హౌస్‌ఫుల్‌గా నడుస్తున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.65 నుంచి రూ.80 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసే అవకాశం ఉంది. ఇదే జోరు కొనసాగితే మొదటి వారంలోనే రూ.150 కోట్ల గ్రాస్ దాటే ఛాన్స్ ఉందని టాలీవుడ్‌లో చర్చ సాగుతోంది.బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలక ృష? హీరోగా తెరకెక్కిన ' అఖండ 2 ' థియేటర్లలో భారీ రెస్పాన్స్‌తో దూసుకుపోతోంది. డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్లతో ప్రారంభమైన ఈ సినిమా విడుదలైన తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. మాస్, యాక్షన్, ఆధ్యాత్మిక అంశాలు కలగలిసిన కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా బాలయ్య నట విశ్వరూపం, శివతాండవాన్ని తలపించే హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. థియేటర్ల వద్ద భారీ రష్, హౌస్‌ఫుల్ బోర్డులు, ఫ్యాన్స్ సంబరాలు అన్నీ కలిసి 'అఖండ 2' ఆగమనాన్ని గ్రాండ్‌గా మార్చేశాయి. పెద్ద సినిమాలు ప్రస్తుతం థియేటర్లలో లేకపోవడం కూడా ఈ సినిమాకు కలిసొచ్చిందనే అభిప్రాయం వినిపిస్తోంది.సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్ ప్రభావం కలెక్షన్లపై స్పష్టంగా కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలోనూ షోస్ ఫుల్ అవుతున్నాయని సమాచారం. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రేడ్ అంచనాల ప్రకారం, బుక్ మై షోలో గంటకు సుమారు 10-15 వేల టికెట్లు బుక్ అవుతున్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన ప్రపంచవ్యాప్తంగా 'అఖండ 2' తొలి రోజు గ్రాస్ కలెక్షన్స్ రూ.65 కోట్ల నుంచి రూ.80 కోట్ల వరకు ఉండొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రీమియర్స్ నుంచే ఈ స్థాయిలో బుకింగ్స్ రావడం బాలయ్య కెరీర్‌లో అరుదైన విషయమనే చెప్పాలి. మరోవైపు సాక్నిల్క్ వెబ్‌సైట్ ప్రచారం.. ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే తెలుగులో రూ.30.75 కోట్లు, కరా?టకలో రూ.3.77 కోట్లు, తమిళనాడులో రూ.1.13 కోట్లు, కేరళలో రూ.3లక్షలు, ఎన్నో ఆశలు పెట్టుకున్నరెస్టాఫ్ ఇండియాలో కేవలం రూ.5 లక్షలు మాత్రమే వసూలు చేసింది. ఓవరాల్‌గా చూసుకుంటే 'అఖండ 2' సినిమా ఫస్ట్ డే ఇండియాలో రూ.36.18 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఈ కలెక్షన్ల విషయమై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2021లో విడుదలైన 'అఖండ' కూడా కరోనా పరిస్థితుల్లోనే భారీ ఓపెనింగ్ సాధించింది. ఆ సినిమా అప్పట్లో తొలి రోజు సుమారు రూ.30 కోట్ల గ్రాస్ వసూలు చేసి సత్తా చాటింది. ఇప్పుడు సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2' మాత్రం ఆ మార్క్‌ను చాలా రెట్లు దాటే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మాస్ ప్రేక్షకులు సినిమాను విపరీతంగా ఆదరిస్తుండటంతో వీకెండ్ నాటికి కలెక్షన్స్ మరింత ఊపందుకుంటాయని అంచనా. ట్రేడ్ విశ్లేషకుల మాట ప్రకారం, ఇదే జోరు కొనసాగితే మొదటి వారంలోనే 'అఖండ 2' దాదాపు రూ.150 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసే ఛాన్స్ ఉంది.

# ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి

తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స్ రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో రాజు వెడ్స్ రాంబాయి ఓటీటీ స్ట్రీమింగ్ పోస్టులు దర్శనమిస్తున్నాయి. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వెలువడవచ్చు.డా. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్‌ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేశారు. శివాజీ రాజా, అనిత చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.